ఆదిలాబాద్ వార్త
ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
ఆదివారం 6 ఆగష్టు 2023 | 8 పేజీలు

# ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి పటిష్ఠ చర్యలు



8లో...

-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పాయ్

ఉట్నూర్, ప్రభాతవార్త: ఆదివాసీ గిరిజన ప్రజల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ భాజ్ ఫాయ్ అన్నారు.



టెండర్ల ప్రక్రియ షురూ

వివరాలు 2లో..

## మద్యం షాపుల కేటాయింపులకు...

# కసరత్తు



ఆదిలాబాద్ ప్రభాతవార్త : మద్యం కేటాయింపుల ప్రక్రియ షురూ అయింది. నవంబర్ నెలాఖరు వరకు గడువు ఉన్నప్పటికీ ప్రభుత్వం ముందస్తుగా టెండర్లను ఆహ్వానిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అడ్డు రాకుండా ఈ చర్యలు చేపట్టిందని తెలుస్తోంది. నల్లగొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో గౌడ కులస్తులు, ఎస్సీ, ఎస్టీలకు మద్యం షాపుల టెండర్ల కోసం రిజర్వేషన్లను డ్రా పద్ధతిన గురువారం ఖరారు చేశారు. శుక్రవారం నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభం అయింది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల, పార్లమెంట్ ఎన్నికలు రానుండటంతో మద్యం షాపులకు భారీ ఎత్తున టెండర్లు దాఖలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల మేరకు కలెక్టర్ ఛాంబర్‌లో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం వివరాలు ప్రకటించారు. జిల్లాలో 155 మద్యం దుకాణాలకు ప్రభుత్వ ఉత్తర్వులు, అబ్కారీ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. షాపుల నెంబర్లు సహా ప్రకటించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తమైన...

2లో...



# అధికారులు

- నివారణ చర్యలపై దృష్టిసారించిన వైద్య సిబ్బంది
- ఆయిల్ బాల్స్‌తో దోమల అరికట్టేందుకు కృషి

దోమల బెడదతో బెంబేలెత్తుతున్న జనం



ఆదిలాబాద్ ప్రభాతవార్త వర్షాలతో వాతావరణంలో మార్పు వచ్చింది. అధిక వర్షాలకు భూగర్భ నీటి మట్టం పెరిగింది. వీధులన్నీ చిత్తడిమయంగా మారాయి. మురుగు కాలువల్లో ఇప్పటికీ వరద నీరు ప్రవహిస్తూ దుర్వాసన వస్తుంది. మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన రావడంతో పాటు దోమలు ముసురుతున్నాయి. రోజు రోజుకు దోమల బెడద తీవ్రమవుతుంది. దీంతో జనం ఇబ్బందులు పడక తప్పడం లేదు. గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తుండడంతో మురుగు కాలువలు, వీధులను శుభ్రం చేసే నాధుడే కరువయ్యారు. వీధుల్లో చెత్త పేరుకుపోయి దోమలు, ఈగలు ముసురుతున్నాయి. దోమల బెడద తీవ్రమవడంతో జనం ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు ఒక వైపు సీజనల్, అంటు వ్యాధులు ప్రబలనున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని మరో వైపు ప్రభుత్వం, అధికారులు సూచిస్తుండగా దోమల బెడద మాత్రం తీరడం లేదని ప్రజలు వాపోతున్నారు. జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాలు ఉన్నాయి. ఏ గ్రామంలో చూసినా సాయంత్రం 5, 6 గంటలు కాగానే దోమలు ప్రత్యక్షమవుతున్నాయి. ఉదయం 8, 9 గంటల వరకు కూడా దోమల ఇళ్లలోనే ముసురుతుండడంతో వ్యాధుల బారిన పడతామే మోనని జనం ఆందో ళన చెందు తున్నారు.

## రూ.లక్ష ఆర్థిక సహాయానికి బీసీల

# ఎదురుచూపులు

ప్రభాతవార్త మంచిర్యాల బిసి కులవృత్తిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఇందుకు జూన్ 2 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించింది. ఇంతవరకు బాగానే ఉన్నా..దీనికి సంబంధించి నిధులు విడుదల కాకపోవడంతో చెక్కుల పంపిణీలో జాప్యం జరుగుతోంది. దీంతో అర్హులైన లబ్ధిదారుల సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. రూ.లక్ష ఆర్థిక సాయం వాస్తవానికి జులై 15న పూర్తి చేయాఇ. కానీ, నిధులు పూర్తిస్థాయిలో విడుదల కాకపోవడంతో పంపిణీ చేయపట్టలేకపోయారు. ఇప్పుడు వచ్చిన నిధులతో కొంతమందికైనా చెక్కులు ఇచ్చేందుకు చూడగా....



## గుంతల రోడ్లు...

2లో..

# జనం పాట్లు

ఆరు నెలలకే రోడ్డంతా గుంతలు

మరోసారి రోడ్డు వేయాలని ఆదివాసీల డిమాండ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త: అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధుల పట్టింపుతనంతో నూతన రోడ్డు మూన్నాళ్ల ముచ్చటగా మారింది.



రోడ్డు ఆరు నెలల కాలవ్యవధిలోనే గుంతలమయంగా తయారైంది. వివరాలు ఇలా ఉన్నాయి. తలమడుగు మండలంలోని కప్పిరిదేవి-ఇంద్రనగర్ మధ్యలో ఉన్న రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ....



# మద్యం షాపుల కేటాయింపులకు కసరత్తు

ఆదిలాబాద్ ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** మద్యం కేటాయింపుల ప్రక్రియ షూరూ అయింది. నవంబర్ నెలాఖరు వరకు గడువు ఉన్నప్పటికీ ప్రభుత్వం ముందస్తుగా టెండర్లను ఆహ్వానిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అడ్డురాకుండా ఈ చర్యలు చేపట్టిందని తెలుస్తోంది. నల్లగొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో గౌడ కులస్తులు, ఎస్సీ, ఎస్టీలకు మద్యం షాపుల టెండర్ల కోసం రిజర్వేషన్లను డ్రా పద్ధతిన గురువారం ఖరారు చేశారు. శుక్రవారం నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభం అయింది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల, పార్లమెంట్ ఎన్నికలు రానుండటంతో మద్యం షాపులకు భారీ ఎత్తున టెండర్లు దాఖలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల మేరకు కలెక్టర్ ఛాంబర్‌లో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం వివరాలు ప్రకటించారు. జిల్లాలో 155 మద్యం దుకాణాలకు ప్రభుత్వ ఉత్తర్వులు, ఆబ్కారీ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. షాపుల నెంబర్లు సహా ప్రకటించారు.

**దరఖాస్తుల స్వీకరణ..**

టెండర్లకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. దీనిపై ఎక్సైజ్‌శాఖ ఇప్పటికే మార్గదర్శకాలను కూడా ప్రకటించింది. రిజర్వేషన్లను గురువారం అధికారులు ప్రకటించడంతో టెండర్లలో పాల్గొనే వారికి కాస్త సులువుగా మారింది. కొత్త దుకాణాలకు ఒక్కొక్క టెండర్‌కు రూ.2లక్షల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఫీజును తిరిగి ఇవ్వడం ఉండదని ఎక్సైజ్‌శాఖ స్పష్టం చేసింది. ఈనెల 4నుంచి 18 వరకు సాయంత్రం 6 గంటల్లోగా ప్రభుత్వ పని దినాలలో కొత్త దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈనెల 21న డ్రా నిర్వహించి షాపులు కేటాయిస్తారు. 21నుంచి 22 వరకు రెండురోజుల వ్యవదిలోనే కొత్త దుకాణానికి సంబంధించిన మొదటి వాయిదా ఫీజును మూడు నెలల ముందుగానే చెల్లించాలని ఆ శాఖ పేర్కొంది. దీంతోపాటు ప్రస్తుత దుకాణం కోసం స్టాక్ కొనుగోలుకు పెట్టుబడి సమీకరించుకోవాలని సూచించింది.

**పెరగనున్న పోటీ..**

రానున్నది ఎన్నికల సీజన్ కావడంతో మద్యం దుకాణాలకు పోటా పోటీగా టెండర్లు దాఖలు కావచ్చని తెలుస్తోంది. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటం, అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు, మే నెలలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు భారీగా వస్తాయని అధికారులు భావిస్తున్నారు. తద్వారా ఇప్పటికే ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఖజానా నిండే అవకాశం ఉందని తెలుస్తోంది.

**ఆందోళన చెందుతున్న దుకాణదారులు..**

ప్రభుత్వ తాజా నిర్ణయంతో మద్యం దుకాణాల యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. 20నుంచి 30 ఏళ్లుగా ఇదే రంగంలో ఉన్న వారు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. లైసెన్స్ కాలపరిమితి నవంబర్ 30తో ముగుస్తుండగా డిసెంబర్ నుంచి కొత్త దుకాణాలు కేటాయించాల్సి ఉంది. అయితే మూడు నెలల ముందుగానే టెండర్లు నిర్వహించనుండటంతో తమపై పెట్టుబడి భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా ప్రస్తుతం వర్షాకాలం కావడం, పెద్దగా సీజన్ లేకపోవడంతో ఇప్పటికే తాము తీవ్రంగా నష్టపోయామని అంటున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రస్తుతం అమలులో ఉన్న దుకాణాలకు చివరి వాయిదా కూడా చెల్లించాల్సి ఉందని, కొత్త దుకాణాలకు కూడా రూ.2లక్షలు వెచ్చించాల్సి ఉంటుందని ఆందోళన చెందుతున్నారు.

**రుసుము ఇలా..**

జనాభా ప్రాతిపదికన మద్యం రిటైల్ చేశారు. 5వేల జనాభా వరకు రూ.50లక్షలు, 5వేల నుంచి 50వేల జనాభా వరకు రూ.55లక్షలు, లక్షలు, 1 లక్ష నుంచి 5 లక్షల జనాభా వరకు రూ.65 లక్షలు, 5లక్షల నుంచి 20 లక్షల వరకు జనాభా ఉన్న ప్రాంతంలో రూ.85 లక్షలు, 20లక్షలకు పైగా జనాభా ఉన్న ప్రాంతంలో రూ.1.10 కోట్ల రుసుము చెల్లించాల్సి ఉంటుందని సంబంధితశాఖ వెల్లడించింది. అయితే ఈ డబ్బుల్లో ముందుగా 25శాతం డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ప్రతి రెండు నెలలకు ఒక పేమెంట్ కట్టాల్సి ఉంటుంది. మొత్తంగా రెండేళ్లలో 12 సార్లు చెల్లించాల్సి వస్తుందని అధికారులు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తమైన అధికారులు

ఆదిలాబాద్ ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** వీధులన్నీ చిత్తడిమయంగా మారాయి. మురుగు కాలువల్లో ఇప్పటికీ వరద నీరు ప్రవహిస్తూ దుర్వాసన వస్తుంది. మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన రావడంతో పాటు దోమలు ముసురుతున్నాయి. రోజు రోజుకు దోమల బెడద తీవ్రమవుతుంది. దీంతో జనం ఇబ్బందులు పడక తప్పడం లేదు. గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మె చేస్తుండడంతో మురుగు కాలువలు, వీధులను శుభ్రం చేసే నాధుడే కరువయ్యారు. వీధుల్లో చెత్త పేరుకుపోయి దోమలు, ఈగలు ముసురుతున్నాయి. దోమల బెడద తీవ్రమవడంతో జనం ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు ఒక వైపు సీజనల్, అంటు వ్యాధులు ప్రబలనున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని మరో వైపు ప్రభుత్వం, అధికారులు సూచిస్తుండగా దోమల బెడద మాత్రం తీరడం లేదని ప్రజలు వాపోతున్నారు. జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాలు ఉన్నాయి. ఏ గ్రామంలో చూసినా సాయంత్రం 5, 6 గంటలు కాగానే దోమలు ప్రత్యక్షమవుతున్నాయి. ఉదయం 8, 9 గంటల వరకు కూడా దోమల ఇళ్లలోనే ముసురుతుండడంతో వ్యాధుల బారిన పడతామేమోనని జనం ఆందోళన చెందుతున్నారు. సీజనల్ వ్యాధులు దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు సీజనల్ వ్యాధులుగా చెప్పవచ్చు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్–ఎ వ్యాధులు వెలుగు చూస్తుంటాయి. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఈ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. కలుషిత ఆహారం, మురుగు నీరు ఎక్కువ కాలం ఒకే చోట నిల్వ ఉండి వాటిపై దోమలు వాలడం ఈ వ్యాధులకు ప్రధాన కారణం. దోమలతో వ్యాపించే మలేరియా, డెంగ్యూ కొన్ని సందర్భాల్లో ప్రమాదకరంగా మారుతాయి. ముందుగా గుర్తించి అశ్రద్ధ చేయకుండా చికిత్స చేయించుకోవాలి. దోమల బెడద రోజు రోజుకు తీవ్ర మవడంతో జనం నివారణ చర్యలు తీసు కుంటున్నారు. చేతులను శుభ్రంగా కడుక్కుంటు న్నారు. కలుషిత ఆహారం, తాగే నీటి విషయంలో జాగ్రత్త పడుతున్నారు. డయేరియా, టైఫాయిడ్, జ్వరం రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు, జెట్ కాయిల్స్ వాడుతున్నారు. ఇళ్ల చుట్టూ పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటున్నారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటున్నారు. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌లు దోమలు వృద్ధి కావడానికి అనువైన సమయం కావడంతో వైద్యాధికారులు, సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు తగిన సూచనలు, సలహాలు ఇస్తూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూస్తున్నారు. వర్షాకాలంలో డెంగ్యూ కేసులు కూడా నమోదయ్యే అవకాశం ఉంది. పగటి పూట, సాయంత్రం వేళల్లో కుట్టే ఆడ ఎడిస్ ఈజిప్టు దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. ప్లేట్‌లెట్ కౌంట్ గణనీయంగా తగ్గనున్నందున వైద్యాధికారులు గ్రామాల్లో దోమల నివారణ చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆదేశించడంతో వైద్యాధికారులు రంగంలోకి దిగారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 26వ రోజుకు చేరింది. దీంతో గ్రామ వీధుల్లో చెత్త పేరుకుపోయింది. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే నాధుడే లేరు. దోమల నివారణ మందులు కూడా పిచికారీ చేయడం లేదు. ఇంటింటికి తిరిగి చెత్తను కూడా తీసుకుపోవడం లేదు. దీంతో పారిశుద్య పనులు ఎక్కడికక్కడే స్తంభించిపోయి సీజనల్ వ్యాధులు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా దోమల నివారణకు జిల్లా అధికారుల సూచనల మేరకు గ్రామాల్లో అధికారులు చర్యలు చేపట్టారు.



వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు దోమల నివారణకు ఆయిల్ బాల్స్ తయారు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్‌ను వదిలితే దోమలను నివారించవచ్చని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో ప్రయోగాత్మకంగా ఆయిల్‌బాల్స్‌ను దోమల నివారణలో భాగంగా ఉపయోగించేందుకు కృషి చేస్తున్నారు. రంపం పొడి, ఇసుక, సున్నం, ఇంజన్ ఆయిల్ ఉపయోగించి ఆయిల్‌బాల్‌ను తయారు చేస్తున్నారు. దానిని ఒక క్లాత్‌లో ఉంచి ఇంజన్ ఆయిల్‌లో కొంత సేపు నానబెడతారు. దీంతో ఆయిల్ బాల్స్‌ను తయారవుతాయి. వాటిని మురుగు కాలువలు, గుంతల్లో వేయడం ద్వారా దోమల నివారించవచ్చని వైద్య సిబ్బంది అంటున్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి బాల్స్ ఉపయోగపడతాయంటున్నారు. ఈ బాల్స్‌ను మురుగు గుంతల్లో వేయడంతో బాల్స్ నుండి నూనె బయటకు వచ్చి మురుగు నీటి పైభాగాన ఒక వలయంగా ఏర్పడుతుంది. ఈ క్రమంలో మురుగు నీటిపై దోమలు వాలకుండా ఉండాయని తద్వారా దోమలు పుట్టకుండా, వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని వైద్య సిబ్బంది అంటున్నారు. గత సంవత్సరం కూడా పలు గ్రామాల్లో ఆయిల్ బాల్స్‌తో దోమల బెడదను నివారించగలిగారు. ఈసారి కూడా దోమల బెడద నివారణలో భాగంగా ఒక వైపు వైద్య సిబ్బంది, మరో వైపు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

# గుంతల రోడ్లు జనం పాట్లు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :** అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధుల పట్టింపు తనంతో నూతన రోడ్డు మూన్నాళ్ల ముచ్చటగా మారింది. రోడ్డు ఆరు నెలల కాలవ్యవధిలోనే గుంతల మయంగా తయారైంది. వివరాలు ఇలా ఉన్నాయి. తల మడుగు మండలంలోని కప్పిరిదేవి– ఇంద్ర నగర్ మధ్యలో ఉన్న రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ఎప్పుడో ఐదు పది సంవత్సరాలకు ఆ గ్రామాల వైపు బీటీ రోడ్డు పడుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా బీటీ రోడ్డు సరిగ్గా లేక ప్రయాణికులు, ఆదివాసీ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలతో అదుపు తప్పి పడి గాయాలపాలు అయిన పరిస్థితి కూడా నెలకొంది. గత ఆరు నెలల క్రితం ఎలాగో అలాగా రోడ్డు మంజూరైంది. బీటీ రోడ్డు పడింది. సంతోషంగా వాహనాలపై అటుఇటు ఆహ్లాదకరంగా ప్రయాణిస్తు ఆ మురిపెం మూన్నాళ్ల కూడా లేకపోయింది. అధికారుల మామూళ్ల మత్తులు, ప్రజాప్రతినిధుల పట్టింపు లేని తనంతో ఈ రోడ్డు ఇలా తయారైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంత హీనంగా గుంతలు గుంతలుగా మారి ధ్వంసం కావడంతో గ్రామస్తులు, ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రూ.లక్ష ఆర్థిక సహాయానికి
# బిసిల ఎదురుచూపులు

ప్రభాతవార్త మంచిర్యాల

**మొదటి పేజి తరువాయి :** బిసి కులవృత్తిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఇందుకు జూన్ 2 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించింది. ఇంతవరకు బాగానే ఉన్నా..దీనికి సంబంధించి నిధులు విడుదల కాకపోవడంతో చెక్కుల పంపిణీలో జాప్యం జరుగుతోంది. దీంతో అర్హులైన లబ్ధిదారుల సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. రూ.లక్ష ఆర్థిక సాయం వాస్తవానికి జులై 15న పూర్తి చేయాఇ. కానీ, నిధులు పూర్తిస్థాయిలో విడుదల కాకపోవడంతో పంపిణీ చేయపట్టలేకపోయారు. ఇప్పుడు వచ్చిన నిధులతో కొంతమందికైనా చెక్కులు ఇచ్చేందుకు చూడగా జిల్లాకు చెందిన మంత్రితోపాటు ఎంఎల్‌ఎలు అసెంబ్లీ సమావేశాల కారణంగా రాజధానిలో ఉన్నారు. వారి సమయానికి అనుగుణంగా లబ్ధిదారులకు చెక్కులు ఇచ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 300మంది చొప్పున సాయం చేసేందుకు ప్రణాళిక తయారుచేశారు. అనుకున్న మేరకు నిధులు మంజూరు కాకపోవడంతో ఈనెలలో నియోజకవర్గానికి 50మంది చొప్పున చెక్కులు ఇవ్వనున్నారు. నియోజకవర్గాల నుంచి అర్హుల పేర్ల జాబితా రాలేదని తెలుస్తోంది. పంపిణీ జాప్యం కావడానికి ఇది కూడా ఒక సమస్యగా భావించవచ్చు.

**క్షేత్రస్థాయిలో పరిశీలన..**

ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇది కూడా సక్రమంగా జరగలేదనే ఆరోపణలు ఉన్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధుల ఒత్తిడితో పరిశీలన చేపట్టారనే విమర్శలున్నాయి. దరఖాస్తు చేసి నెలకావడంతో అర్హులైన లబ్ధిదారులు సాయానికి ఎదురు చూస్తున్నారు. ఈనెల రెండో వారంలో చెక్కులు పంపిణీ చేస్తారని తెలుస్తోంది.

**సమావేశాలు కాగానే చెక్కులు పంపిణీ...**

బిసి కులవృత్తిదారుల రూ.లక్షసాయానికి జిల్లాకు పూర్తిస్థాయిలో నిధులు విడుదల కావాల్సి ఉంది. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతుండటంతో జిల్లాకు చెందిన మంత్రులు, ఎంఎల్‌ఎలు బిజీగా ఉన్నారు. సమా వేశాలు కాగానే చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగుల పంపిణి

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భట్టుపల్లిలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగులు పంపిణి చేశారు. ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఏఐఐటిఏ) ఆధ్వర్యంలో అందజేసిన పుస్తకాలను పాఠశాలలోని 20 మందికి ఏఐఐటిఏ ప్రతినిధి, ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ రహుస్సార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు మంగయ్య, ఆనంద్‌బాబు, విజయలక్ష్మి, కమాలుద్దీన్, సంతోష్, రమేష్, సత్యం పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన మందమర్రి పోలీస్

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రిలోని కేజీబివి స్కూలు నందు విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ సైబర్ మోసాలు, ట్రాఫిక్ రూల్స్ పై మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి సిఐ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఉమెన్ సేఫ్టీ, షీ టీమ్స్ ఉపయోగం గురించి తెలిపారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకోని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు సిఐ సూచించారు. ఆన్‌లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుట తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతన్నాయని, మోసాగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలో కూడా సైబర్ నేరాల పై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పై రోడ్ సేఫ్టీలపై అవగామన ఉండాలని, మీ తల్లి తండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయో గించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహ నాలకు సంబంధిత పత్రాలన్ని వాహనం వెంబడి ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు. ఈ అవగాహన కార్య క్రమంలో మందమర్రి సీఐతో పాటు మందమర్రి ఎస్సై చంద్రకుమార్, సిబ్బంది టీచర్లు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# బీసీ సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వీడ్కోలు సన్మాన సమావేశం

జన్నారం, ప్రభాతవార్త

మండలంలో తహసిల్దార్‌గా పనిచేసిన ఇట్యాల కిషన్ ఇటీవల బదిలీ పై మండలం నుంచి వెళ్లిపోతున్న సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ మందిరంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వారిచే వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ కోడూరు చంద్రయ్య మాట్లాడుతూ బీసీ కులాల ఆశాజ్యోతి మున్నూరు కాపు ముద్దుబిడ్డ ఎక్యాల వెంకట కిషన్ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో వివిధ హోదాల్లో వవీరు నిర్వహించి జన్నారం మండలానికి వచ్చి తాహసిల్దార్‌గా కొనసాగి బదిలీపై వెళ్తున్న సందర్భంగా వారికి బీసీ కులాల తరుపున ఆర్థిక శుభాకాంక్షలు తెలియ జేస్తూ వీడ్కోలు పలుకు తూన్న మన్నారు. మండల తహసిల్దారుగా విధులు నిర్వహిస్తూ బీసీ సమా జాన్ని చైతన్య పరుచుటకు వీరు చేసిన కృషిని ప్రశంసనీయం అని కొనియాడారు. మీరు నమ్మిన సిద్ధాంతంతో ముందుకు వెళ్లి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల ఆర్థిక సామాజిక రంగంలో అసయానతలు తొలగించడానికి కొనసాగించాలని ఈ సందర్భంగా కోరు తూన్నమన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ సరోజన, జెడ్పిటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీటీసీలు బీసీ నాయకులు కాసెట్టి లక్ష్మణ్, కొంతం శంకరయ్య, కదర్ల నర్సయ్య, బాలసాని శ్రీనివాస్ గౌడ్, కోడిజుట్టు రాజన్న, పిల్లి మల్లయ్య, రాజుల దేవి వెంకటేష్, బీసీ కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**-లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ రాధా కుమారి**

**-ప్రథమ చికిత్స పై అవగాహన కార్యక్రమం**

నస్పూర్, ప్రభాతవార్త



మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ రాదాకుమారి అన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో లేడీస్ క్టబ్ సభ్యులకు డివైసీఎంఒ డాక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లేడీస్ క్టబ్ సభ్యులకు బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ శాతం పరీక్షలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ రాధాకుమారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ లేడీస్ క్లబ్ మహిళలు స్క్రీనింగ్ క్యాంపులో పాల్గొనడం సంతోషకరమని, మహిళలు హిమోగ్లోబిన్, బీపీ, షుగర్ శాతాలు తెలుసుకోవడం వల్ల వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. తదుపరి డివైసీఎంవో డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసు కోవాలని, కుటుంబ ఆరోగ్య పరిరక్షణ చూసుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ స్వప్న, లేడీస్ క్లబ్ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో సత్ప్రవర్తన కలిగి ఉండాలి

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో మందమర్రి రామకృష్ణాపూర్ ఏరియాలకు సంబంధించిన రౌడీషీటర్లు దొంగలకు మందమర్రి ఏరియా సీఐ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో సత్ర్పర్తన కలిగి ఉండాలని ఎలాంటి అవాంఛానీయ సంఘటనలకు పాల్పడరాదని ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏలాంటి పనులు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై చంద్రకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీడి కార్మికులు అర్హులందరికీ జీవన భృతి ఇవ్వాలని వినతి పత్రం

జన్నారం, ప్రభాతవార్త



బీడీ కార్మికులందరికీ ఆసరా పెన్సన్ ఇవ్వాలని కోరుతూ నియోజకవర్గం టేకు దారులు కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున మధ్యాహ్నం ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ నాయక్‌తో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. బీడీ కార్మికులుగా పనిచేస్తున్నారని వారికి కటాఫ్ డేట్‌ను ఎతనఇతవేసి, అర్హులైన బీడీ కార్మికులందరీకి జీవన భృతి కల్పించి ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు. బీడీ టేకు దారులను గుర్తించి వారికి కూడా జీవన భృతి కల్పించినందుకు వారు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యనరనకమంలో టేకు దారులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, యశోద భాస్కర్, ఆకుల లచ్చన్న, దాసరి సత్యం, శ్రీధర్, నర్సింహా చారి, బుచ్చన్న, మల్లేశం, వినయ్, కర్ణకర్, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

# ప్రమాద రహిత ఉత్పత్తి సాధనకు కృషి చేయాలి

**-ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు**

**-ఉద్యోగులకు ప్రోత్సాహక బముమతులు అందజేత**

నస్పూర్, ప్రభాతవార్త



ప్రమాద రహిత ఉత్పత్తి సాధనకు ఉద్యోగులందరూ కృషి చేయాలని ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గనిపై శనివారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సి రితే ఉద్యోగులకు ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు, ఎస్ఓంఎం ఇ.స్వామిరాజు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్ధేశిత లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉద్యోగులు చూపుతున్న కృషి, పట్టుదలను కొనియాడారు. ఉత్పత్తి, ఉత్పాదకతలో ఆర్కే-న్యూటెక్ గని ఉద్యోగులు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఇదే స్ఫూర్తితో వారు ముందుకు సాగాలని సూచించారు. ఉద్యోగుల మధ్య ఉండే పోటీతత్వం అధికోత్పత్తికి దోహదపడుతుందన్నారు. పని స్థలాల్లో రక్షణతో కూడిన విధులు నిర్వహించాలన్నారు. తొందరపాటుతో కాకుండా ఆలోచనలతో పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని రక్షణాధికారి కొట్టె రమేష్, ఫిట్ కార్యదర్శి ఎం.జంపయ్య, పిట్ ఇంజనీర్ రాజగోపాలాచారి, వెంటిలేషన్ అధికారి శంకర్, సర్వే అధికారి పిచ్చేశ్వర్ రావు, అండర్ మేనేజర్లు సాత్విక్, చంద్రమౌళి, హెచ్ఓఎం ల్యాగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

నస్పూర్, ప్రభాతవార్త



ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా శనివారం నస్పూర్ పట్టణంలోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు భారతదేశ స్వాతంత్ర్య పోరాటం అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస రావు, అధ్యాపకులు కె.రమేష్, పార్వతి, షమీనా బేగం, పి.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలనను ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయ మూర్తి ముఖేష్

**-నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచన**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కస్తూర్బా గాంధీ, టీఎస్ బాలుర గురుకుల పాఠశాలలను శనివారం బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ సదుపాయాలు, భోజన వసతులను, ఇతర సమస్యలపై న్యామూర్తి ఆరా తీశారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో భోజనం సక్రమంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం పెట్టాలని పాఠశాల సిబ్బందికి న్యాయూర్తి సూచించారు. పాఠశాలలను జడ్జి క్షుణ్ణంగా పరిశీలించారు.





# నింధితులను కఠినంగా శిక్షించాలి

**- ముదిరాజ్ మహాసభ జిల్లా నేతల డిమాండ్**



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

గత నెలలో మామడ మండలం న్యూసాంగ్వీ గ్రామానికి చెందిన గుర్రం రాజు ముదిరాజ్(23) అనే వ్యక్తిని కొందరు పథకం ప్రకారం 21వ తేదిన అర్ధరాత్రి సమయంలో హత్య చేశారని, హత్యచేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని ముదిరాజ్ మహాసభ నిర్మల్ జిల్లా యువత విభాగం అధ్యక్షులు పాతర్ల హరీష్ ముదిరాజ్, గౌరవాధ్యక్షులు చిన్నయ్య ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు శనివారం రోజు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతికి గల కారణాలను పోలీస్‌స్టేషన్‌లో అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ హత్య జరిగి ఇన్ని రోజులు కావస్తున్నా నింధితులను పట్టుకున్నప్పటికీ ఇంతవరకు రిమాండ్‌కు పంపకుండా శిక్షించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్లి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీనిచ్చారు. నింధితులు ఎంతటి వారైనా శిక్షపడేలా చూస్తామని తెలిపారు. బాధిత కుటుం బాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకో వాలని కోరారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నింధి తులకు శిక్ష పడేలా, రాజు కుటుంబ సభ్యు లకు న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. వారివెంట రాజు తండ్రి గుర్రం లింగన్న, మామడ మండల ముదిరాజ్ నాయకులు గైనం ధర్మన్న, రిత్విక్, ఖానాపూర్ యువజన నాయకులు కీర్తి మనోజ్, కుటుంబ సభ్యులు ముత్యం ముదిరాజ్, పెద్దగొండ శ్రీనివాస్ ముదిరాజ్, వెంకటేష్ ముది రాజ్, కీర్తి మల్లేష్ ముదిరాజ్, విష్ణు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# డెంగ్యూ బాధితులను పరామర్శించిన బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



డెంగ్యూ వ్యాధి సోకి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో విష జ్వరాలు, డెంగ్యూ వ్యాధి సోకి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటుచేసి మందులను అందిం చాలని డిమాండ్ చేశారు. రోగాలతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్న మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి ఇప్పటి వరకు వైద్యాధి కారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించలేదని విమర్శించారు. కబ్జాలు, కమీషన్లపై ఉన్న శ్రద్ధ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలపై లేదని మండిపడ్డారు. ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ల సంఖ్య పెంచాలని కోరారు. ఆయన వెంట ముత్యంరెడ్డి, మార గంగారెడ్డి, తక్కల రమణ రెడ్డి, అంజయ్య, నాగరాజు, సాయిలు, బాలకృష్ణ, ఆనంద్, కృష్ణ, తులసీ రామ, తదితరులు ఉన్నారు.

## పట్టి వెంకట కృష్ణ ఆరోపణలు
# అర్ధ రహితం

**-బీఆర్ఎస్ వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్**

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*



బిజెపి పార్టీ అను బంధ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్టి వెంకట కృష్ణ బీఆర్ఎస్ పార్టీ ఐ ఎమ్మెల్యే, ఎంపీలపై చేసిన విమర్శలు అర్ధరహితమని బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ అన్నారు. శనివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏడాదికి 2 కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని ఆయన చెప్పారు. రాష్ట్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్ నిరంతర కృషి చేశారని తెలిపారు. ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యేలను నిలదీయాలని వెంకటకృష్ణ పిలుపునియ్యడం సరైంది కాదన్నారు. సోయిలేని వెంకట కృష్ణ ఇలాంటి ఆరోపణలు చేస్తే తరిమి కొడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌వీ, బిఆర్ఎస్‌వై నాయకులు సన్నిబాబు, దమెర కిరణ్, షేక్ యూనిస్, యాసిన్, శాంత కుమార్, రాజు, వినయ్, వెంకటేష్, రాజేందర్ పాల్గొన్నారు.

## కుభీర్ తహసిల్దార్‌గా ఎం.సోము బాధ్యతల స్వీకరణ

*కుభీర్, ప్రభాతవార్త :*

కుభీర్ మండల తహసిల్దార్‌గా ఎం.సోము శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన విశ్వంభర్ మంచిర్యాల జిల్లా భీమవరం మండలానికి బదిలీపై వెళ్లారు. సోము ఆదిలాబాద్ జిల్లా బజారత్నూర్ మండలం నుంచి బదిలీగా కుభీర్ తహసిల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సోము మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. రైతులకు మండల వాసులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్‌ను స్థానిక సిబ్బంది శాలువత పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థుల సమస్యలను
# పరిష్కరించాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఖానాపూర్ పట్టణంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇందూర్ విభాగ్ ఎస్ఎఫ్ఎస్( స్టూడెంట్ ఫర్ సేవ) కన్వీనర్ చంద్రగిరి శివకుమార్ మాట్లాడుతూ జిల్లాలో బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ఆత్మహత్యలు జరుగుతున్నా జిల్లాలో ఉన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పట్టించుకోని పాపాన పోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి వ్యతఇరేక విధానాలను అవలంభిస్తు ఈ రాష్ట్రంలో విద్యార్థుల జీవితాన్ని గాలికి వదిలేసి నిరుద్యోగుల జీవితాన్ని రోడ్డుపాలు చేసి రాజకీయ పబ్బం గడుపుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలో 11శాతం నిధుల ఇచ్చిన ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కేవలం ఆరు శాతం నిధులు కేటాయించి విద్యార్థులకు తీరని అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్‌ను అండగా చూసుకుని చదువుకుంటున్న పేద విద్యార్థులను పట్టించుకోవడం లేదని, 5300 కోట్ల స్కాలర్‌షిప్‌లని పెండింగ్‌లో ఉంచి విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. స్కాలర్‌షిప్‌లు రిలీజ్ చేయకపోవడం వల్ల యాజామన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కనీస మౌళిక సదుపాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న 1,91000 ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.



# నిర్మల్ వార్త



## ప్రతీ ఒక్క బీసీకి బీసీబంధు
# ఇవ్వాలని ధర్నా

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



ప్రతీ ఒక్క బీసీకి బీసీ బంధు ఇవ్వాలని భైంసా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందర బీసీ మిత్రులందరూ కలిసి శనివారం ధర్నా చేయడం జరిగింది. బీసీ బంధు లక్ష రూపాయలు కాదు ఒక్కొక్క బీసీకి 10 లక్షల రూపాయల చొప్పున బీసీబంధు ఇవ్వాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. దీంతోపాటు బీసీలకు జనాభా ప్రాతిపదికన 60 శాతం ఉన్నటువంటి బీసీలకు చట్టసభల్లో స్థానం కల్పించాలి. దామాషా ప్రకారం బీసీల వర్గీకరణ చేసి బీసీలకు చట్టసభల్లో సీట్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే 24 అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ప్రతీ ఒక్క పార్టీలు బీసీలకు 60 శాతం ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి అసెంబ్లీకి పంపించాలని, ఏ పార్టీ అయితే బీసీలకు అత్యధిక సీట్లు ఇచ్చి నిలబడెతుందో ఆ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలంతా మద్దతు తెలపడం జరుగుతుందన్నారు. ఏ పార్టీ అయితే బీసీలకు అవమానపరిచి ఉన్న చూపులు చూస్తే ఆ పార్టీకి పూర్తిగా తెలంగాణలో ఉన్న బీసీలంతా వ్యతిరేకంగా ఓటు వేయాలని మేము మనవి చేస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని మేము ఒకటే డిమాండ్ చేస్తున్నాం. మీరు ఎప్పుడైతే బీసీలకు బందు ఇస్తున్నారో అది తప్పకుండా పాటించాలని మేము డిమాండ్ చేస్తున్నామన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు
# రామారావు పటేల్ పరామర్శ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

కుభీర్ మండలంలోని చాత గ్రామానికి చెందిన జాజుల అంజయ్య భార్య రాణి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు. దీంతో వారి కుటుంబ



సభ్యులను ముధోల్ నియోజకవర్గ భాజాపా నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పటేల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయనతోపాటు కుభీర్ మాజీ ఎంపిపి నాగేష్, వెంకట్‌రావు పటేల్, పెద్దన్న, బాలాజీ పటేల్, కర్నం గంగాధర్, దేశెట్టి విఠల్, భూమారెడ్డి, భోజన్న, నడ్పి సాయినాథ్, రాటి పీరాజీ, ప్యాట లక్ష్మణ్, సాయినాథ్, నాగేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు యువకుల చేరిక

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*

బెల్లంపల్లి పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన 50 మంది యువకులు శనివారం రోజున పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువకులు దాసరి తరుణ్, మహ్మద్ రిసిఫ్, అభిరామ్, అవినూరి సాయి, రత్న సాయి, అవునూరి సాయి, బత్తుల భరత్‌లతో పాటు మరో 43 మంది చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ దేవసాని ఆనంద్, సీనియర్ నాయకులు ఎండీ గౌస్, ఓజియార్, దాసరి ప్రతాప్, కాన్నూరి రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

# పంటల నమోదు ప్రక్రియను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

మండలంలోని పలు గ్రామాలకు రైతులు వేసే ప్రతీ పంటను నమోదు ప్రక్రియ చేపట్టాలని వ్యవసాయశాఖ ఆదేశాలు చేయడంతో మండల వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో పంటల నమోదు క్రాప్ బుకింగ్ యాప్‌లో నమోదు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం కాగజ్‌నగర్ మండలం లోని జగన్నాథ్‌పూర్ గ్రామంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్ రావు పర్యటించి వ్యవసాయ విస్తరణ అధికారి నమోద చేయు పంట సర్వేనీ తనిఖీ చేశారు. గ్రామంలోని 15 సర్వే నెంబర్‌లలో ఏ ఏ పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారో పరిశీలించారు. పంట ఏఈఓలు క్షేత్రస్థాయిలో వెళ్లి సర్వఏ నెంబర్ల వారిగా రైతులు సాగు చేసిన ఆయా పంటల వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటనలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదే విధంగా ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ సాగుతో అనేక లాభాలు ఉన్నాయని, ఈ పంట ద్వారా రైతులకు ఎకరాకు 57 మొక్కలు రాయితీపై ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అదే



విధంగా అయిల్‌పామ్ సాగు చేసే రైతులకు మొక్కలు, డ్రిప్ పరికరాలు సబ్సీడిపై అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వెంట సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈఓ) యువరాణి, ఏటీఎం శ్రీనివాస్, రైతులు హన్మంతు, తదితరులు ఉన్నారు.

# రెండో ఏఎన్‌ఎంలను రెగ్యూలర్ చేయాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

రెండో ఏఎన్‌ఎంలను రెగ్యూలర్ చేయాలని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందరన డిమాండ్ చేశారు. శనివారం ఏఐటీయూసి ఆధ్వర్యంలో రెండో ఏఎన్‌ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కార్యాలయ ఏఓ రహతుల్లాకు వనతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి చాలీ చాలనీ వేతనాలు తీసుకుంటూ పేద, బడుగు బలహీన వర్గాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందించడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్న రెండో ఏఎన్‌ఎంలలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారు పనిచేశారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రెండో ఏఎన్‌ఎంలు



చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, రెండో ఏఎన్‌ఎంలు పుణ్యవతి, సంతోష్, వనిత, మేఘన, గీత, ఈశ్వరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

*కెరమెరి, ప్రభాతవార్త :*



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధాకర్ నాయక్ అన్నారు. శనివారం కెరమెరిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గత కొన్ని రోజులుగా వర్సం కురిసి, ఆగినందున దోమలువ బృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ కేసులు నమోదు అయ్యే అవకాశం ఉన్నందున ప్రతీ రోజు ఆశలు, ఆరోగ్య కార్యకర్తలు డ్రై డే నిర్వహించుటకు మరియు సిబ్బంది అందరూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖచ్చితంగా డ్యూటీలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనే నెల ప్రసవాలు పెంచాలని సూచించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అడ పీహెచ్‌సి ఆయుర్వేద వైద్యాధికారిణి ఆర్ శిల్ప అన్నారు. ఆయుష్ విభాగం వరంగల్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధుల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకొని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ అనంతరం దగ్గు, జలుబు, జ్వరం, తదితర వ్యాధులకు సంబంధించిన ఆయుర్వేద మందులను, ఆరోగ్య కరదీపికలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు గౌతమి, శంకరయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

*మాడ్గులపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త*



మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన కుర్రి బిక్షమయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందడం జరిగింది. కుర్రి బిక్షమయ్య అంతిమ సంస్కారాలకు విచ్చేసిన బంధు మిత్రులకు కుటుంబ సభ్యులకు మిర్యాలగూడ ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్దార్థ సహ కారంతో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ యాతం లక్ష్మినరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు యాదవ్, నాయకులు మామి డి సైదులు, అల్లునూరి ఈదయ్య, కె.జగన్, కె.సంపత్, కె.గణేష్, సిహెచ్ రామకృష్ణ, జి.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత గొర్రె జీవాల పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామ రెండో ఎంపిటిసి పరిధిలోని మల్లారెడ్డిగూడెం, రాజన్నబావి గ్రామాలకు చెందిన యాదవులకు తెలంగాణ ప్రభుత్వం రెండో విడత జీవాల పంపిణీలో భాగంగా సమకూర్చిన 12 యూనిట్ల జీవాలను శనివారం ఎంపిటిసి నర్రి పావని నర్సింహా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ శ్రీను, నర్రి నర్సింహా, కడ్తాల చంద్రశేఖర్, సిరిపంగి గాలయ్య, జినుకల కిరణ్, పచ్చిపాల రమేష్, గంట గణేష్, గోరిగె అంజయ్య, నర్రి కోటయ్య తదితరులున్నారు.

**సంస్థాన్‌నారాయణపురంలో..**

సిఎం కేసిఆర్ యాదవులకు రెండో విడత జీవాల పంపిణీలో సమకూర్చిన 18 యూనిట్ల జీవాలను శనివారం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, ఎంపిటిసి బచ్చనగోని గాలయ్యలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా॥అభినవ్, నాయకులు కడారి మల్లేశం తదితరులున్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

*కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణంలోని రామ్‌మందిర్ స్టేర్ కాగజ్‌నగర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నౌగాం బస్తీ, శాంతి కాలనీ, ఇర్ఫాన్‌నగర్ అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్‌వైజర్ వెంగల్ దాస్, రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వారు మాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా గర్భిణీలకు ఆహ్వాన వేడుక నిర్వహించి తల్లిపాల గురించి అవగాహన కల్పించారు. తల్లి పాలును మించిన ఆహారం మరొకటి లేదన్నారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్‌లో పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వినోద, సులోచన, మంజుల, సునీత, అరుణ, లక్ష్మి, లలిత, నిర్మల కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆర్టీసి కార్మికుడి మృతి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బాపు శనివారం గుండెపోటుతో మృతిచెందారు. ఆసిఫాబాద్ డిపో మేనేజర్ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ డీపోలో గత కొన్ని ఏళ్లుగా డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న బాపు ఆసిఫాబాద్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో నివాసం ఉంటున్నాడు. ఆర్టీసి కార్మికులకు చెందిన బిల్లును గవర్నర్ ఆమోదుం పొందకపోవడంతో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శనివారం డిపో గేటు వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత బస్టాండ్ ఆవరణలో అతడి శరీరంలో చెమటలు రావడంతో అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు గుండుపోటుగా నిర్ధారించి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించారు. అక్కడి వైద్యులు గుండెపోటుగా నిర్ధారించి ఆసుపత్రిలో ప్రథమ చిక్సిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం కాగజ్‌నగర్‌కు తరలించగా ఆయన గుండెపోటుతో మృతిచెందినట్లు డీఎం తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కూమారులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపీపీఎస్ చింతగూడ పాఠశాల విద్యార్థుల ఎంపిక

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :** కాగజ్‌నగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతగూడ విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కె. లక్ష్మి నారాయణ తెలిపారు. గత నెలలో జరిగిన త్రోబాల్ రన్నింగ్ క్రీడల్లో విద్యార్థులు గుర్లె కార్తిక్, మోర్లే యశ్వంత్, కొత్తూరు శ్రావణి, ఏముర్ల సుహనిలు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి ఆదివారం హైదరాబాద్‌లోని హకీం పేటలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని అన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొగనున్న క్రీడాకారులను జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ సాంబశివరావు, విశ్రాంతి ఉపాధ్యాయులు పూర్ణచందర్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.



# ఈవీఎంలపైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**-మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్**

**కోరెంగ గాంధారి**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: ఈవీఎంల వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోరెంగ గాంధారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మండల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది, అంగన్‌వాడీలు ఈవీఎంల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ కోరెంగ గాంధారి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ, యువకుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ సెడ్మకి తిరుపతి, బీఎస్పీ ఖానాపూర్ నియోజక వర్గ కార్యదర్శి సోయం రాందాస్, మండల అధ్యక్షుడు పెందూర్ అంకుష్, ఆర్పిఐ పార్టీ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే బాబా సాహెబ్, మాజీ సర్పంచ్ కోరెంగ సుకంటరావ్, దళిత సంఘం నాయకులు సర్వోదయ బాలాజీ, అంగన్‌వాడీలు నందబాయి, సైనత, సుశీల, అనిత పాల్గొన్నారు.



## రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఆదివాసుల మద్దతు



బోథ్, ప్రభాతవార్త: బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేయాలని రిలే నిరాహార దీక్షలు చేపట్టి 20 రోజులు గడుస్తున్నా అధికార పార్టీ నియోజక వర్గ నాయకులు ఇప్పటి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి వరకు తీసుకెళ్లని నాయకులపై మండ పడుతూ మండల వాసులు రెవెన్యూ డివిజన్ సాధన సమితిలో భాగంగా శనివారం ఆదివాసులు తుడుం మోగించి అస్తిత్వ ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పట్టణంలోని పురవీధుల గుండా డోలు సన్నాయి వాయిద్యాలతో తుడం మోగిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ ఆవరణలో మానవహారం ఏర్పాటు చేసి మద్దతు ప్రకటించారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు రాజన్న, పంద్రం శంకర్, దుర్వ సిందు, విశ్వేశ్వర్, భోజన్న పాల్గొన్నారు.

## గుత్పాల గ్రామంలో వరద బాధితులకు గ్రామస్తులు సహాయం



నేరడిగొండ, ప్రభాతవార్త: గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నేరడిగొండ మండలంలోని గుత్పాల గ్రామంలోని వరదల తాకిడికి 11ఇండ్లు నీట మునిగిపోయాయి. గ్రామ యువకులు ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకొని గ్రామస్తుల వద్ద తలోకొంత డబ్బులు, బియ్యం, పప్పులు జమ చేసి వారి సహకారంతో నీట మునిగిన వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గస్కంటి రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నదానంలో జడ్పీటీసీ అనిల్ జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త: మండలంలోని తేజాపూర్ గ్రామంలో శనివారం హస్సేన్, హుస్సేన్ దేవస్థానంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా హస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో, హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు డాక్టర్ జహీర్, ఎంపీటీసీ అల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నేరడిగొండ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలు



ఆదిలాబాద్, ప్రభాతవార్త: తలమడుగు మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్స వాలను ఘనంగా జరుపుకున్నారు. మహిళా సంఘం నాయకురాలు కె.సునీతారెడ్డి మాట్లాడారు. అప్పుడే పుట్టిన గంటలోపు పిల్లలకు తల్లిపాలు పట్టాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి, మహిళ నాయకురాలు సునీతారెడ్డి, డీపీటీ నర్సమ్మ, సూపర్‌వైజర్ విజయ, ఎంపీడీఓ రమాకాంత్, డాక్టర్ హరీష్, అంగన్‌వాడీ టీచర్లు రమణ, మంజుల, పద్మ ఆయాలు గంగమ్మ, వెంకటమ్మ, రాజమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

## మర్లపల్లి గ్రామంలో విచిత్రం పొంగుతున్న గంగా



బోథ్, ప్రభాతవార్త: మండలంలోని మర్లపల్లి గ్రామానికి చెందిన ఓ పంట పొలంలో విద్యుత్ సహాయం లేకుండానే విద్యుత్ మోటార్ నుంచి నీరు పాడుతుంది. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా భూగర్భజలాలు నిండి ఇలా స్విచ్ వేయ కుండానే విద్యుత్ బోర్ నుంచి బయటకు నీరు ప్రవహిస్తున్న ఈ వింతను చూడడానికి ఆ గ్రామస్తులు తరలిస్తున్నారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు విద్యార్థుల మద్దతు

బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని 20 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా శనివారం స్థానిక మండల కేంద్రానికి చెందిన నాగభూషన్ పాఠశాల వివాంట్ బోథ్ రెవెన్యూ డివిజన్ అంటూ విద్యార్థులను అక్షరాలుగా మార్చి వినూత్న పద్ధతిలో సాధన సమితికి సంఘీభావం తెలిపారు.

## నూతన తహసీల్దార్‌కు సన్మానం



నేరడిగొండ, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని నూతనంగా వచ్చిన తహసీల్దార్ సంతోష్‌రెడ్డికి ఎంపీపీ రాథోడ్ సజన్ ఎంపీపీ కార్యాలయంలో శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీపీ రాథోడ్ సజన్ మాట్లాడుతూ మా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో వడూర్ ఎంపీటీసీ పందరి నాగోరావు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం


**-వికలాంగులు సంబరాలు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు కావడం లేదని, స్థానిక నేతలు మాత్రం రాజకీయ పబ్బం గడుపుకోవాలన్న దురుద్దేశంతో ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ అన్నారు. దివ్యాంగులకు అందిస్తున్న పెన్షన్‌ను మరో వెయ్యి రూపాయలకు పెంచుతూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, ఈనెల నుంచే వారి ఖాతాలోలన 4016 రూపాయల పెన్షన్ జమఅయ్యింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే జోగురామన్న చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, అధికార ప్రతినిధి బైన్వార్ గంగారెడ్డి, నాయకులు సాజిదోద్దీన్ పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏసీబీ డీఎస్పీగా వీవీ రమణమూర్తి



ఆదిలాబాద్, ప్రభాతవార్త: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏసీబీ డీఎస్పీగా వీవీ రమణ మూర్తి శనివారం బాధ్యతలు స్వీకరించారు. 1996 ఎస్సై బ్యాచ్‌కి చెందిన ఆయన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తిర్యాణి, ఉట్నూర్, జైపూర్, నెన్నెల, హాజీపూర్, లక్షెట్టిపేట్ పోలీసు స్టేషన్‌లలో ఎస్సైగా పని చేశారు.

## ఎస్‌వీ అనీష్ ఫోటో, గిఫ్ట్ గ్యాలరిని ప్రారంభించిన అజ్మీరా శ్యామ్‌నాయక్



ఉట్నూర్, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల పక్కన ఎస్‌వీ అనీష్ ఫోటో, గిఫ్ట్ గ్యాలరిని అజ్మీరా శ్యామ్‌నాయక్ పూజలు చేసి, అనంతరం రిబిన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగంపై ఆధార పడకుండా సొంతంగా వ్యాపారం పెట్టి ముందుకు సాగాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, మండల అధ్యక్షులు కందుకూరి రమేశ్, సర్పంచ్ తానాజీ, యజమాని చవాన్ సేవాదాస్, విశ్వనాథ్, లైవ్ నాయకులు పాల్గొన్నారు.

# నాడు శిష్యుడు.. నేడు గురువుగా శిక్షణ..



తిర్యాని,ప్రభాతవార్త;

తన దగ్గర విద్యాబుద్ధులు నేర్చుకొని అతను కూడా ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించి నేడు తనకు విద్య నేర్పిన గురువుకే శిక్షణ ఇచ్చిన అరుదైన సంఘటన తిర్యాని మండలంలో చోటు చేసుకుంది.తిర్యాని మండలంలోని సుంగాపూర్ గ్రామానికి చెందిన భరత్ చంద్ర యాదవ్ తన స్వగ్రామంలోని సుంగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 1 నుండి 7వ తరగతి వరకు చదువుకున్నాడు.అప్పుడు తనకు జనార్ధన్ అనే ఉపాధ్యాయుడు చదువు చెప్పాడు.అయితే భరత్ చంద్ర యాదవ్ 2017డిఎస్సీ లో ఉపాధ్యాయుడిగా నియామాకం అయి ఇదే మండలంలో పని చేస్తున్నాడు. అలాగే జనార్ధన్ కూడా ఇదే మండలంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.కాగా తిర్యాని జెడ్పి పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతుల్లో భరత్ చంద్ర యాదవ్ రిసోర్స్ పర్సన్‌గా శిక్షణ ఇస్తుండగా జనార్ధన్ ఈ శిక్షణ తరగతుల్లో శిక్షణ పోందాడు.శనివారం గణిత శిక్షణ ముగింపు సందర్భంగా ఉపాధ్యాయుడు జనార్ధన్ భరత్ చంద్ర యాదవ్‌ను ఘనంగా సన్మానించాడు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తన దగ్గర చదువుకున్న విద్యార్థి ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించిన అతని వద్ద నాలుగు రోజుల్బతీసుకోవడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు.తమ దగ్గర చదువుకున్న విద్యార్థులు చక్కగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడమే వారు మా ఉపాధ్యాయులకు ఇచ్చే గొప్ప బహుమానం అన్నారు.అనంతరం భరత్ చంద్రయాదవ్ మాట్లాడుతూ తమలో ఉన్న ప్రతిభను వెలికితీసి గురువులు దిశానిర్ధేశం చేయడంతో పాటు వారి మాటలను తాము తూచా తప్పకుండా పాటించడంతోనే తాను ఈ రోజు ఈ స్థాయికి ఎదిగానన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఎస్ రాము,ఆర్పీలు సునీల్ కుమార్, రజినికాంత్,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## ఇళ్లు ఉన్నవాళ్లకే డబుల్ ఇళ్లు

### - మున్సిపల్ ఆఫీసు ముందు ధర్నా చేసిన లబ్ధిదారులు



ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ పట్టణంలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఖానాపూర్ మున్సిపల్ ఆఫీసును ముట్టడించి ఆఫీసుముందు తమకు న్యాయం చేయాలని ధర్నా చేశారు. ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ సర్వేను అధికారులు సక్రమంగా చేపట్టలేదని మండిపడ్డారు. కొద్ది మందికి ఇల్లు ఉన్నవారికే మళ్లీ ఇళ్లను కేటాయించారని పేర్కొన్నారు., నెల రోజుల నుంచి తాము ఆందోళన చేస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకురాకపోవడం బాధాకరమన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ మనోహర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇందులో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులతో పాటు నాయిని సంతోష్, ఆకుల శ్రీనివాస్, దాది మల్లయ్య, బుచ్చన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే



ముధోల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై శనివారం అసెంబ్లీ సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టం వాటిల్లిందని, పలు గ్రామల్లో చెరువులు, రోడ్లు తెగిపోయాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరమ్మత్తులకు నీటమునిగిన పంటపొలాలకు, కూలిన ఇండ్లకు నష్టపరిహారం కొరకు నిధులు కేటాయించాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

## ఖానాపూర్ హాస్పిటల్‌కు మంజూరైన డయాలసిస్ సెంటర్



ఖానాపూర్, ప్రభాతవార్త :

గత నెల జూలై 12వ తేదిన ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ఖానాపూర్ హాస్పిటల్‌లో డయాలసిస్ సెంట్ కోసం మంత్రి హరీశ్‌రావుకి ఖానాపూర్ నాయకులతో కలిసి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం శనివారం రోజున ఖానాపూర్ హాస్పిటల్‌కు డయాలసిస్ సెంటర్ మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కెరమెరి, ప్రభాతవార్త :



రైతులకు రుణమాఫీ చేయడం పట్ల రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం సాకడ కుమురం భీం చౌరస్తా వద్ద సీఎం కేసిఆర్ చిత్రపటానికి ఎంపీపీ పెందూర్ మోతీరాం , రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతుబంధు, రైతుభీమా, ఉచిత 24 గంటల కరెంటు, రుణమాఫీ వంటి పథకాలను సీఎం కేసిఆర్ రైతుల కోసం అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందోర్ మోతిరాం, సింగిల్ విండో ఛైర్మన్ మొహార్లే శంకర్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కేంద్రే బాలాజీ, రైతు సేవా సంఘం మండలాధ్యక్షుడు ఆడ రాంచందర్, యువరైతు సంఘం , కోవలక్ష్మి యూవ సైతన్యం మండల అధ్యక్షుడు కొట్రంగే శ్రీనివాస్, సర్పంచన తులసిరాం, నాయకులు పెందోర్ జలపతిరావు, భీర్షావ్, రాథోడ్ గోపాల్, కినక సకారం, సెండే సకారాం,సిరాజ్, బీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## మారుమూల గ్రామాల అభివృద్ధికి తెంలగాణ ప్రభుత్వం కృషి

కెరమెరి, ప్రభాతవార్త :



మారుమూల గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ అన్నారు. శనివారం మండలంలోని పిప్రి కొలాంగుడ గ్రామానికి నూతనంగా ప్రభుత్వం ఐటీడీఏ నిధుల ద్వారా మంజూరు అయిన ఇండ్ల పనులను స్థానిక మండల ప్రజా ప్రతినిదులు కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిడాం రాజు, మడావి భరత్, గ్రామ పటేల్, గ్రామస్థులు,డీఈజేఈ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన జిల్లా జడ్పీ వైస్ చైర్మన్



కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త : కాగజ్‌నగర్ మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామ నుండి రెబ్బెన మండలంలోని మాద్వాయిగూడ గ్రామం వరకు మట్టి రోడ్డు పనులను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెబ్బెన మండలంలోని గంగాపూర్, తుంగెడ, మాద్వాయిగూడెం ప్రజలు కాగజ్‌నగర్‌కు రావాలంటే ఎన్నో అవస్థలు పడాల్సి వచ్చేదని ప్రజల సౌకర్యం కోసం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సొంత ఖర్చులతో మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో దహెగాం, రెబ్బెన, కాగజ్‌నగర్ మండలాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బోడెపల్లి రాజన్న, విలాస్, జమీర్, సిద్దార్థ ఉన్నారు.

## పలువురిని పరామర్శించిన రమేష్ రాథోడ్



కడెం, ప్రభాతవార్త :

కడెం మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన అనారోగ్యానికి గురైన వారి కుటుంబాలను మాజీ ఎంపి రాథోడ్ రమేష్ శనివారం రోజు పరామర్శించారు. మండలంలోని సారంగాపూర్ గ్రామానికి చెందిన మాదాసు పెద్దన్న భార్య ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే లింగాపూర్ గ్రామానికి చెందిన బ్యాంకు ఉద్యోగి నరేష్ ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరగడంతో నరేష్‌ను, ఆర్ఎంపి వైద్యులు మాదాసు గంగాధర్‌ను ఆయన పరామర్శించారు. అలాగే ఇటీవల వర్షానికి బీజేపీ కార్యకర్త ఇళ్లు కూలిపోవడంతో అక్కడికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఇళ్లు నిర్మించి ఇస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాయిని సంతోష్, మందపెల్లి రమేష్, గోస్కుల మల్లేష్, ఎనగందుల రవి, తోకల బుచ్చన్న, అంకం మహేంధర్, దాదె మల్లయ్య, నాంపల్లి భుమారాజం, లాండేరి కిషన్, పొలసాని అనిల్‌రావు, జీవన్, కమ్మల స్వామి, గాడ్పు మనోజ్, మాదాసు రాజు, మాదాసు రాజేశ్వర్, దానవేని రాము, రాజారెడ్డి, రాజేష్ నాయక్, సారంగాపూర్ బూత్ నాయకులు కుమ్మరి నర్సయ్య, జెట్టి నర్సయ్య, నాగరాజు, సీనియర్ నాయకులు కుమ్మరి భూమన్న, కోల అనిల్, శ్రీధర్, చాకలి గంగాధర్, ఆపిరెడ్డి, నరేంధర్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ పబ్లిక్ స్కూల్ ప్రైవేటు పాఠశాలలో మాక్ పోలింగ్



సారంగాపూర్, ప్రభాతవార్త :

నేతాజీ పబ్లిక్ స్కూల్ ప్రైవేటు పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఎన్నికల సందడే నెలకొంది. కావున విద్యార్థుల్లో సైతం ఎలక్షన్ల జోష్ పెరిగింది. ఈ తరుణంలో శనివారం మండల కేంద్రంలోని కౌట్ల బి గ్రామం నేతాజీ పబ్లిక్ స్కూల్ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించి తద్వారా ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. హెచ్ఎం రేగుంట గంగాదర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహంగా మాక్ పోలింగ్‌లో పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరారు. నామినేషన్ల దాఖలు చేయడం , బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం , ఓట్ల లెక్కింపు, ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు దృవీకరణ పత్రాలు జారీచేసి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆడెపు కిష్టయ్య, వైస్ ప్రిన్సిపాల్ చవాన్ ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలిసా పారాయణంలో పాల్గొన్న డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ కాలనీలోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో శనివారం భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్‌చ చాలిసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు

**- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్**

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

కాలనుగుణంగా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు, నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్ అన్నారు. అధికంగా వర్షాలు కురవడం, నీరు నిల్వలు ఉండడం వల్ల దోమలు అభివృద్ధిచెంది మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, వాటిని నియంత్రించడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యాధుల నియంత్రణకు నివారణ చర్యలు తీసుకోవడానికి ప్రతీ మండలానికి ఒక జిల్లాస్థాయి అధికారికి బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని అన్నారు. ప్రతీ మండలంలో ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి చర్యలు తీసుకో వడం జరుగు తుంద న్నారు. మున్సిపల్‌శాఖ, పంచా యతీ రాజ్‌శాఖ, రెవెన్యూ శాఖ, ఆరోగ్యశాఖ, మహిళా శిశుసంక్షేమ శాఖలు అందరూ కలిసి సమన్వ యంతో



పనిచేస్తూ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. అంతే కాకుండా 478 బృంధాలచే వారంలో రెండు రోజులు డ్రైడేను జ్వర సర్వేను నిర్వహి స్తున్నామని తెలిపారు. అంతే కాకుండా అధికంగా వ్యాధులు నమోదైన గ్రామాల్లో, పట్టణాల్లో ప్రత్యే కమైన ఆరోగ్యశిభిరాలు నిర్వ హించి చికిత్సలు అందించడమే కాకుండా వ్యాధుల నివారణకు నియంత్రణకు తీసుకో వాల్సిన జాగ్రత్తల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్ర మాలు చేపడు తున్నా మని అన్నారు. పాఠశాలల్లో, వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాటశాలల్లో, ఆర్‌బిఎస్‌కె బృంధాల చేత ఆరోగ్య శిభిరాలనఉ నిర్వహించి విద్యార్థులకు చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. గత వారం రోజుల నుంచి ప్రభలుతున్న కండ్ల కలక వ్యాధిని నివారించ డానికి నియంత్రించడానికి తీసు కోవాల్సిన జాగ్రత్తల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడు తున్నామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లలో చికిత్సకు సంబం ధించిన మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎవరూ కఊడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు.

# ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయం

**రెబ్బన సిఐ అల్లం నరేందర్**

*తిర్యాని,ప్రభాతవార్త:*



ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయమని రెబ్బన సిఐ అల్లం నరేందర్ పేర్కొన్నారు. తిర్యాని మండలంలోని మానిక్యాపూర్ గ్రామానికి చెందిని జ్యోతి ఇల్లు ఇటీవల కురిసిన భారివర్షాలకు పూర్తిగా నేలమట్టం కావడంతో ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రెబ్బన సిఐ ఆధ్వర్యంలో శనివారం జ్యోతి కుటుంబానికి పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా నిత్యవసర సరుకులతో పాటు 50కిలోల బియ్యం, దుప్పట్లను, పిల్లలకు బట్టలను అలాగే తాత్కాలికంగా ఇంటి పైకప్పు కోసం టార్ఫలిన్ కవర్‌లను పంపిణి చేశారు. ఈ సందర్బంగా సిఐ నరేందర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో పోలీసులు ఎప్పుడు ముందుంటారన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకుని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఎవరైన కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీసుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిర్యాని ఎస్సై చుంచు రమేష్, తదితరుల పాల్గోన్నారు.

# రైతుల జీవితాలతో ఆడుకుంటున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వం

**- సదర్మాట్ ఆయకట్టు నీటి విడుదల గురించి క్లారిటీ ఇవ్వాలని డిమాండ్**

**- కాంగ్రెస్ నాయకులు వినోద్ నాయక్**

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



రైతు బాంధవులమని రైతులను ప్రలోభ పెడుతూ వారి జీవితాలతో టీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ఆజ్మీర రేఖానాయక్ ఆడు కుంటున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ నాయక్ విమ ర్శించారు. రైతులు తమ పంటపొలాల్లో నార్లు పోసుకుని సదర్మాట్ కాలువ కోసం ఆందోళన పడుతుంటే వారి గురించి పట్టించుకునే నాథుడే లేడని మండిపడ్డారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పడిన గండ్లకు మరమ్మత్తు పనులను వేగవంతం చేసి రైతులను ఆదుకుని భరోసానివ్వకుండా స్థానిక ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారని పేర్కొన్నారు. మరమ్మత్తు పనులు పూర్తిచేసి సకాలంలో రైతుల పంట పొలాలకు సాగునీరు అందించని యెడల కాంగ్రెస్ పార్టీ తరపున తాము ఆందోళనలు చేపడు తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సలీం, పలువురు కాంగ్రెస్ నాయ కులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించవచ్చు

*మందమర్రి, ప్రభాతవార్త*



మందమర్రి జియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో డెరెక్టర్ పా ఎన్.బలరాం, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీనివాస్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితో అధిగమించాలని వారు తెలియజేశారు. అదేవిధంగా ఎస్.డి.ఎల్ యంత్రాల స్థితిగతులను గురించి ఆరా తీశారు. ఎస్.డి.ఎల్ యంత్రాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోని బొగ్గు ఉత్పత్తికి తోడ్పడాలని వారు అన్నారు. అంతేకాకుండా ఎస్.డి.ఎల్ యంత్రాలకు కావాల్సిన విడి భాగాలను సమకూర్చుకోవాలని బొగ్గు ఉత్పత్తికి ఏ మాత్రం ఆటంకం కలగారాదని వారు సూచించారు. అదేవిధంగా ఆడ్ మాస్టర్ ఔట్ మాస్టర్‌లపై అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మందమర్రి ఏరియా జనరల్‌మేనేజర్ జి.మోహన్ రెడ్డి, ఎస్‌వోటుజియం రాజేశ్వర్ రెడ్డి, ఐఈడి డిజియం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, అన్ని గనుల మేనేజర్లు అధికారులు పాల్గొన్నారు.

# గోరక్షక్ దళ్ సభ్యుని కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేత

*కుభీర్, ప్రభాతవార్త :*



మహారాష్ట్రలోని శివుని గ్రామ సమీపంలో ఇటీవల దుండగుల దాడిలో గోరక్షక్ దళ్ సభ్యుడు శేఖర్ తీవ్రంగా గాయ ౹పడి మృతి చెందాడు. శనివారం మహారాష్ట్ర లోని నాందేడ్ పట్టణానికి చెందిన భజరంగ్‌దళ్ విశ్వహిందూ పరిషత్, శ్రీరామ జన్మభూమి, గోరక్షక్ దళ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రమేష్ నార్లవార్ స్థానిక విఠలేశ్వర ఆలయంలో బాధిత కుటుంబ సభ్యులకఉ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ హిందువులంతా ఐక్యమత్యంతో ఉండి హిందువుల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. శేఖర్ మృతిపై విచారణ వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శేఖర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు బి.విఠల్, మాజీ సర్పంచ్ డాక్టర్ శివరాం, హిందూవాహిని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి పటిష్ట చర్యలు

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌ఫాయ్**

*ఉట్నూర్, ప్రభాతవార్త:*



**మొదటి పేజి తరువాయి :** ఆదివాసీ గిరిజన ప్రజల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ భాజ్ ఫాయ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో గిరిజన ప్రజల అభ్యున్నతికి ఐటీడీఏ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై రాయిసెంటర్ల, సార్‌మేడీలు, ఆదివాసీ సంఘాలు, ఐటీడీఏ డైరెక్టర్లతో ఆమె సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గిరిజన ప్రజలకు అందేలా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఏపీఓ పీవీటీ ఆత్రం భాస్కర్ ఏవో రాంబాబు, ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, ఉమ్మడి జిల్లా సార్ మేడీలు దుర్గుపటేల్, ప్రభాకర్, మోతిరాం, రాము పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**-ఆదివాసీ సంఘాల నాయకుల పిలుపు**

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*



ఈనెల 9న ఇంద్రవెల్లి రాయిసెంటర్ సార్మేడిల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ కనక తుకారాం పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 9న ఆదివాసులంతా ఘనంగా జరుపుకునే పండుగ ప్రపంచ ఆదివాసీ దినోత్సవమన్నారు. దాదాపు 140 దేశాలలో ఈప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా దర్బార్ హాల్‌లో 9న ఇంద్రవెల్లి మండల రాయి సెంటర్ సార్మెడిల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచు కుమ్ర మోహనరావు, లక్ష్మణ్, కొడప శ్రీరాంపటేల్, ఆదివాసీ సంఘాల నాయకులు మెస్రం నాగనాథ్, తొడసం నాగోరావ్, అర్క ఖమ్ము, సోయం రాందాస్, మడావి బాదు, సుప్రం దొందిరావ్, మెస్రం జైరాం, ఉత్తం పాల్గొన్నారు.

# కడెంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

*కడెం, ప్రభాతవార్త :*

కడెం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు బరుపటి రమేష్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తరి శంకర్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేశారు. రాహుల్‌గాంధీ పై వేసిన తప్పుడు అనర్హత వేటుని సుప్రీం కోర్టు న్యాయస్థానం కొట్టివేయడంతో కాంగ్రెస్ నాయకులు ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకునానరు. ఈసందర్భంగా నియోజకర్గం నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రేమతో దేశంను ఒక్కటిగా చేస్తూపోతే దానిని ప్రధాని నరేంద్రమోడీ తప్పుడు కేసులు పెడుతూ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేయించారని అన్నారు. రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సుప్రీం కోర్టు న్యాయస్థానంలో న్యాయమే గెలిచిందన్నారు. దేశం కోసం పోరాడుతున్న ఏకైక గొంతుక రాహుల్‌గాంధీ అన్నారు. రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం సంపన్నులతో కలిసి ఎన్ని కుట్రలు చేస్తున్నా దేశం అంతా చూస్తుందని, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి, అనర్హత వేటు వేసి జైలుకు పంపే విధంగా ప్రయత్నాలు చేసినా నేడు ప్రజాస్వామ్యమే గెలిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ రఫిక్, ఎండి సలీమ్, రహీం, మహిపాల్ రెడ్డి, బ్రహ్మచారి, రాజన్న, నర్సయ్య, గంగాధర్, ఖాజా భోజన్న, పాల్గొన్నారు.